క్లుప్తంగా

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కృష్ణకాలనీ, యాదవకాలనీల్లో రూ.55 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మున్సిపాలిటీతో పాటు, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

నేడు శునకాలకు టీకాలు

రేగొండ: ప్రపంచ రేబీస్ దినోత్సవం సందర్భంగా నేడు(శనివారం) శునకాలకు ఉచితంగా ఆంటీ రేబీస్ టీకాలు రేగొండ, రంగయ్యపల్లి పశువైద్యశాలలో వేయనున్నట్లు మండల పశువైద్యధికారి మైథిలీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని శునకాల యాజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అభినందన

భూపాలపల్లి రూరల్: ఒరిస్సాలోని ఎంసీఎల్ కంపెనీ నిర్వహిస్తున్న కోలిండియా పోటీలలో శుక్రవారం జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భూపాలపల్లి ఏరియాకు చెందిన కేటీకే 1వగని అండర్ మేనేజర్ యాసీన్ మీర్జాబేగ్ 120 కేజీల ప్లస్ కేటగిరీలో పాల్గొని 395 కేజీల బరువు ఎత్తి సిల్వర్ మెడల్ సాధించాడు. దీంతో సింగరేణి జనరల్ మేనేజర్ పర్సనల్ వెల్ఫేర్ అండ్ సీఎస్ఆర్‌తో పాటు భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ హబీబ్ హుస్సేన్, ఎస్ఓటూ జీఎంకవీంద్ర, పర్సనల్ మేనేజర్ మారుతి, టీం మేనేజర్ శ్రావణ్ కుమార్, కోచ్ హెచ్ రమేష్, టీం అబ్జర్వర్ పర్స శ్రీనివాస్, స్పోర్ట్స్ సూపర్వైజర్స్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

టీజీఎండీసీ పీఓగా శ్రీరాములు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం టీజీఎండీసీ పీఓ(ప్రాజెక్టు మేనేజర్)గా శ్రీరాములు శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ ఆరేళ్లుగా విధులు నిర్వర్తించిన పీఓ తారక్‌నాథ్ రెడ్డి హైదరాబాద్ టీజీఎండీసీ కార్యాలయానికి వెళ్లారు. కాగా, కొత్తగా బాధ్యతలు తీసుకున్న పీఓ కాళేశ్వరం, మహదేవపూర్, పలిమెల, కాటారం, మల్హర్, మంచిర్యాల జిల్లా కొల్లూరు వరకు ఇసుక క్వారీలను పర్యవేక్షించనున్నారు.

అధికారులకు వివక్ష తగదు

కాటారం: చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వ అధికారులు వివక్ష చూపారని మండల రజక సంఘం నాయకులు పైడాకుల సురేశ్, పున్నం శంకర్, సతీశ్, శ్రీరాముల రజనీకాంత్, కనుకుల పవన్ ఒక ప్రకటనలో ఆరోపించారు. కాటారం డివిజన్ కేంద్రంలో రజకసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఏ ఒక్క అధికారి హాజరవకుండా రజకులను అవమానపర్చారని విమర్శించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఐలమ్మ చిత్రపటానికి కనీసం నివాళులర్పించలేదన్నారు. అధికారులు మరోసారి ఇలాంటి ధోరణితో వ్యవహరిస్తే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

పరామర్శ



మొగుళ్లపల్లి: మండల కేంద్రానికి చెందిన దండు తిరుపతి, శనిగరపు రాజయ్య, ఎర్రం లక్ష్మయ్య, బంగ్లాపల్లి గ్రామానికి చెందిన అన్నబోయిన చంద్రయ్య,పిడిసిల్ల గ్రామానికి చెందిన నైనకంటి రుక్కమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శుక్రవారం పరామర్శించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, నాయకులు రమేష్, జగ్గారావు, ముడుపు రవి,తదితరులు ఉన్నారు.

వెంకటేశ్వర్లపల్లిలో..

రేగొండ(కొత్తపల్లిగోరి): కొత్తపల్లిగోరి మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన చిగురుమామిడి రాజయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉమేష్ గౌడ్, వీరేందర్, వెంకటేష్, మైస భిక్షపతి, చిగురుమామిడి కుమారస్వామి, పత్తి తిరుపతి ఉన్నారు.

నలుగురికి జైలు

మల్హర్: ట్రాక్టర్ దొంగతనం చేసిన ఇద్దరు వ్యక్తులతో పాటు కొనుగోలు చేసి వ్యక్తి, విక్రయించడానికి సహకరించిన వ్యక్తిని పట్టుకోని మొత్తం నలుగురిని జైలుకు పంపించినట్లు కొయ్యూరు ఎస్సై నరేష్ శుక్రవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. తాడిచర్ల గ్రామ శివారులో జూన్ 7న వ్యవసాయ పొలాల వద్ద ఉంచిన టాక్టర్‌ను తాడిచర్ల గ్రామానికి చెందిన మహేందర్, రాజు దొంగలించారు. సుల్తానాబాద్‌కి చెందిన స్వామి అనే వ్యక్తి ద్వారా ములక్నూర్‌కి చెందిన అశోక్‌కు విక్రయించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొయ్యూరు పోలీస్‌లు విచారణ చేపట్టి ట్రాక్టర్‌ని స్వాధీనం చేసుకోని స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ దొంగిలించిన ఇద్దరు వ్యక్తులను, దొంగ ట్రాక్టర్‌ను కొనుగోలు చేసిన వ్యక్తి, సహకరించిన వ్యక్తిని జైలుకి పంపించినట్లు వెల్లడించారు.

బాబోయ్ మోటార్ల దొంగలు

- ఆందోళనలో రైతులు
- కాపర్ వైరు టార్గెట్‌గా చోరీలకు పాల్పడుతున్న దుండగులు



మోటార్లు చోరీకి గురైనట్లు తెలుపుతున్న రైతులు

గోవిందరావుపేట: పంట పొలాల వద్ద ఉన్న విద్యుత్ మోటార్లను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్తున్నారు. గురువారం అర్ధరాత్రి మండల పరిధిలోని పస్రా గ్రామ శివారులో పంట పొలాల వద్ద ఉన్న ఏడు మోటార్లను దొంగలు ఎత్తుకెళ్లడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. మోటార్లలో ఉండే కాపర్ వైరుని టార్గెట్‌గా చేసుకోని చోరీలకు పాల్పడుతున్నారు. మార్కెట్‌లో కాపర్ వైరు కేజీకి రూ.2500 నుంచి రూ.3000 వరకు ఉంది. కాగా, దొంగతనం చేసిన వైరుని రూ.1000 నుంచి రూ.1500లకు విక్రయిస్తుంటారు. గ్రామ శివారులో వరి పంట పొలాలకు లక్నవరం చెరువులో నుంచి సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోతుండడంతో గుండ్లవాగులోకి మోటార్లు ఏర్పాటు చేసుకోని రైతులు నీరు పారిస్తున్నారు. గ్రామ శివారు కావడం జనాలు ఎవరూ ఉండని సమయం చూసుకోని యథేచ్ఛగా గుర్తు తెలియన వ్యక్తులు దొంగతానాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే పలుమార్లు మోటార్లను దొంగలు ఎత్తుకెళ్లారు. సుమారు ఈ మోటార్లు ఒక్కక్కటీ రూ.30 వేల వరకు విలువ ఉంటుందని రైతులు తెలుపుతున్నారు. ఈ విషయమై పస్రా పోలీస్ స్టేషన్‌లో బాధిత రైతులు ఫిర్యాదు చేయగా స్పందించిన పస్రా ఎస్సై కమలాకర్ ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు. గతంలో కూడా ఇదే తరహాలో చాలా మోటార్లు పోయాయని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా పోలీసులు మోటార్ల దొంగలను పట్టుకోవాలని కోరుతున్నారు.



పస్రా గుండ్లవాగు దగ్గర మోటారులోని కాపర్‌ని తీసుకెళ్లిన దొంగలు

లక్ష్మణ్‌బాపూజీ జీవితం ఆదర్శం



కాటారం: కేక్ కట్ చేస్తున్న డీఎస్పీ, సీఐ, పద్మశాలి సంఘం నాయకులు



మల్హర్: లక్ష్మణ్ బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

కాటారం: కొండా లక్ష్మణ్‌బాపూజీ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పోలీసులు, పద్మశాలి సంఘం నాయకులు ప్రధాన కూడలిలోని లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు, పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్‌బాపూజీ స్వాతంత్రోద్యమంలో నిరంకుశ వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొనడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగార్జునరావు, ఎస్సై మ్యాక అభినవ్, ఎంపీడీఓ అడ్డూరి బాబు, ఎంపీఓ వీరస్వామి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, పద్మశాలి సంఘం నాయకులు దోమల సమ్మయ్య, మాచర్ల రాజేందర్, కొండా వెంకటేశ్వర్లు, గాదె రమేశ్, వలుస వెంకటేశ్వర్లు, ఎలుబాక సుజాత, అందె సత్యనారాయణ, దోమల రాజశేఖర్, పల్నాటి బలరాం, మాజీ ఎంపీటీసీలు జాడి మహేశ్వరీ, మహేశ్ రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మల్హర్: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అధ్యాపక బందం, విద్యార్థులు బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవీందర్, అధ్యాపకులు నరేందర్, వెంకట్‌రెడ్డి, నరేష్, స్వరూపరాణి,భరత్‌రెడ్డి, ఉమామహేశ్వరి, కళాశాల సిబ్బంది రాములు, షబ్బీర్ ప్రవీణ్, కరుణాకర్, స్వరూపరాణి, రమేష్, జైపాల్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



కాటారం: అవగాహన కల్పిస్తున్న అధికారులు

కాటారం: పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరు బాధ్యతగా భావించాలని ఎంపీడీఓ అడ్డూరి బాబు, ఎంపీఓ వీరస్వామి అన్నారు. కాటారం గ్రామపంచాయతీలో శుక్రవారం నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా డ్రై డే నిర్వహించి స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం వద్ద పారిశుద్ధ్య పనులు చేయించారు.

సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగించొద్దు..

దుకాణాలు, హోటల్లు, వ్యాపార సముదాయల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ బాబు, ఎంపీఓ వీరస్వామి హెచ్చరించారు. మండల కేంద్రంలోని పలు దుకాణలు, హోటళ్లల్లో ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న ఓ హోటల్ యజమానికి రూ.2వేలు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షగీర్‌ఖాన్, వైద్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పలిమెల: స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాన్ని మండలంలో నిర్వహించినట్లు ఎంపీఓ చల్ల ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. స్వచ్ఛతాహీ సేవ పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం పలిమెల గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ సిబ్బందికి సేఫ్టీ కిట్స్ అందజేయడంతో పాటు జీవిత బీమా సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, స్కూల్ టీచర్ లచ్చయ్య, అంగన్‌డీ టీచర్లు పాల్గొన్నారు.

సర్వాయిపేటలో..

మండలంలోని సర్వాయిపేటలో శుక్రవారం స్వచ్ఛతాహీ సేవ పక్షో ఉత్సవాలలో భాగంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బందికి, గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ఆదిలక్ష్మి, అంగన్వాడీలు కవిత, ఎలేంద్ర, కారోబార్ సడవలి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

కాటారం: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, కళా రంగాల్లో సైతం రాణించాలని మండల విద్యాధికారిని శ్రీదేవి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి కళోత్సవాలు నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, గురుకులం, కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు ఈ కళోత్సవాల్లో పాల్గొని తమ కళలను ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శన కబర్చిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు హెచ్ఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీశ్, ప్రతాప్‌నాయక్, రాజారాంనాయక్, పద్మజ, విజయలక్ష్మి, ఇందిరా, సమ్మయ్య, కవిత, రజిత, సుజాత, రాజు, శ్రీధర్ పాల్గొన్నారు.



ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

రాజ్యాంగాన్ని పరిరక్షించాలి



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

టేకుమట్ల: హనుమకొండలో ఈ నెల 29న నిర్వహించే అంబేడ్కర్ యువజన సంఘం 48వ వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలని ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నె యుగేందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల అధ్యక్షుడు ఆరకొండ రాజయ్య ఆధ్వర్యంలో శుక్రవారం వార్షికోత్సవ సభ కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ అంబేడ్కర్ రాసిన భారత రాజ్యాంగమే కారణమన్నారు. నేడు సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వృద్ధి చెందాలంటే రాజ్యాంగాన్ని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవైఎస్ నాయకులు మచ్చ ప్రభాకర్, మారెపెల్లి కొమురయ్య, మాడుగుల వీరయ్య, పారనంది రాములు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

కాళేశ్వరం: సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. శుక్రవారం మహదేవపూర్ మండల కేంద్రంలోని బట్టి కాలనీలో ప్రజలకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. గుర్తుతెలియని వ్యక్తులకు బ్యాంకు ఆధార్ వ్యక్తిగత వివరాలను తెలుపొద్దన్నారు. లక్కీ డ్రా, బంపర్ ఆఫర్ పేరిట వచ్చే మోసపూరిత సందేశాలను నమ్మి సైబర్ వలలోలో చిక్కదన్నారు. కార్యక్రమంలో పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులో పాల్గొన్న నాయకులు

కాళేశ్వరం: మహదేవపూర్ మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు బందెల సత్తెమ్మ ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం రాత్రి కాళేశ్వరంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్‌రెడ్డి, మహదేవపూర్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కామిడి లక్ష్మి, ప్రచారకమిటీ అధ్యక్షులు షకీల్, మహిళనాయకులు పాల్గొన్నారు.

సభకు తరలిన ఉద్యమకారులు



సభకు వెళ్తున్న ఉద్యమకారులు

కాళేశ్వరం: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) మహదేవపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకుడు ఆయాబోద్దీన్ సమక్షంలో ఉద్యమకారులు హైదరాబాద్‌లో నిర్వహించే ఉద్యమకారుల మహా సమ్మేళనం-ఘన సన్మానం కార్యక్రమానికి శుక్రవారం తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు సట్ల సత్యనారాయణ, దేవేందర్ ఉన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



చిట్యాల: గర్భిణులకు సీమంతాలు చేస్తున్న సిబ్బంది



భూపాలపల్లి రూరల్: పోషణ్ అభియాన్..



టేకుమట్ల: పిల్లల బరువును చూస్తున్న సిబ్బంది

చిట్యాల: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయప్రద తెలిపారు. శుక్రవారం మండలంలోని కొత్తపేట, గిద్దెముత్తారం అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రోత్ మేళా, పోషన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె హాజరై మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల పిల్లల బరువులు, ఎత్తులు ప్రతి నెల తీయించుకోవాలని అన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. వైద్యులు మౌనిక, అంగన్‌వాడీ టీచర్లు ఫర్జానా, జ్యోతి, ఉమా పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పౌష్టికాహారం అభిస్తుందని, అంగన్‌వాడీ కేంద్రాల సేవలను మహిళలు, గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సునీత అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మండలంలోని ఆజాంనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ స్వప్న ఆధ్వర్యంలో జాతీయ పోషన్ మాసం సందర్భంగా ఆహారం, పోషకాలపై అవగాహన కార్యక్రమంలో ఏర్పాటు చేయగా సూపర్‌వైజర్ రాజేశ్వరీ ముఖ్య అతిథిగా హాజరై పౌష్టికాహారం, పోషకాలపై మహిళలకు, గర్భిణులకు అవగాహన కల్పించారు.

పౌష్టికాహారంతో ఆహారంతో ఆరోగ్యం

టేకుమట్ల: పౌష్టికాహారంతో ఆహారంతో ఆరోగ్యం సొంతమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజన అన్నారు. శుక్రవారం మండలంలోని బోయినిపల్లిలో గ్రోట్‌మేళా పోషణ మాసోత్సవాలను అంగన్‌వాడీ టీచర్ పోషిని లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల బరువులు, కొలతలను తీసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంజుల, ఆశ కార్యకర్త రమ, ఆయా సరిత పాల్గొన్నారు.

రేగొండ: పౌష్టికాహారం తీసుకోవడం వల్ల గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత అన్నారు. పోషణమాసంలో భాగంగా శుక్రవారం మండలంలోని రేపాకలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమాసం గ్రోత్ మేళా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు, ఉపాధ్యాయుడు భాస్కర్, అంగన్‌వాడీ టీచర్లు సుమలత, రమ, శంకరమ్మ ఉన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలోని వేములపల్లి రైతు వేదికలో సెక్టర్ లెవల్‌లో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషణ్ మాసం కార్యాక్రమాన్ని సూపర్‌వైజర్ మాధవి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.


బాధ్యతల స్వీకరణ



ఎంఈఓను సన్మానిస్తున్న నాయకులు

కాటారం: మండల విద్యాశాఖధికారిగా మండలంలోని దేవరాంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కొన్నేళ్లుగా ఇన్‌చార్జ్ ఎంఈఓ కొనసాగుతుండగా మండలంలోని సీనియర్ గెజిటెడ్ హెచ్ఎంకు ఎంఈఓగా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఇటీవల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఈఓను కాటారం జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి, పీఆర్‌టీయూ మండల శాఖ నాయకులు, ఎంఆర్‌సీ సిబ్బంది శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, అసోసియేట్ అధ్యక్షుడు సురేశ్ పాల్గొన్నారు.

మల్హర్ ఎంఈఓగా లక్ష్మణ్‌బాబు



బాధ్యతలు స్వీకరిస్తున్న లక్ష్మణ్‌బాబు

మల్హర్: మండల విద్యాధికారిగా(ఎంఈఓ) లక్ష్మణ్‌బాబు మండలంలోని కొయ్యూరు ఎమ్మార్సీ కార్యాలయంలో శుక్రవారం లక్ష్మణ్‌బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భాస్కర రావు, నరసింగరావు, సుదర్శన్, తిరుపతి అలాగే ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎంఈఓను ఘనంగా సన్మానించారు. నాయకులు రమేశ్ నాయక్, సదానందం, అరుణ్ కుమార్, తిరుపతి రెడ్డి, మహేందర్, మహేష్, రామన్న, సుధాకర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

టేకుమట్ల: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని మండల విద్యాధికారి సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఖోఖో, కబడ్డీ, వాలీబాల్‌లో అండర్14, అండర్ 17లో జిల్లాస్థాయికి ఎంపిక చేశారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు జ్ఞాపికలకు అందజేసారు. ఈ సందర్భంగా విద్యాధికారి సుధాకర్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో రాణించాలన్నారు. ఉపాధ్యాయులు ప్రకాశ్, రాకేశ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, క్రీడల కన్వీనర్ పృధ్విరాజ్, పీడీలు ఆనంద్, సుమత, పీఈటీ రజిత, నరేష్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సంగి రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తి సంపత్, శాస్త్రాల కిరణ్, నాంపెల్లి వీరేశం, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు జ్ఞాపికలను అందిస్తున్న పీడీలు

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

పలిమెల: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నేడు (శనివారం) నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగిం చేసుకోవాలని మండల పారా లీగల్ వలంటీర్ కొక్కు లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, పంకెన గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవవరణలలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్, భార్యాభర్తల కేసులు, కరెంటు, గుడుంబా, వాహన ప్రమాద కేసులు, ఫారెస్ట్ కేసులు, చిట్‌ఫండ్ కేసులు, చెక్ బౌన్స్ కేసుల పరిష్కారంలో కాలయాపన జరగకుండా సత్వర న్యాయం అందించబడుతుందని తెలిపారు. ప్రజలు ద్వేష భావాలు తగ్గించుకొని కేసుల్లో రాజీమార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, కారోబార్ మహదేవపూర్ పీఎల్‌వీ రజిని, వెంకటేష్ పాల్గొన్నారు.

కాళేశ్వరం: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నేడు(శనివారం) నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మహదేవపూర్ మండల పారా లీగల్ వలంటీర్ (పీఎల్‌వీ) సందీప్‌రాజ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కాళేశ్వరంతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణ, గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. లోక్‌అదాలత్ ద్వారా కాలయాపన జరగకుండా సత్వర న్యాయం అందించడం జరుగుతుందని అన్నారు.

డిజిటల్ బ్యాంకింగ్ సేవలపై అవగాహన

మొగుళ్లపల్లి: మండలంలోని మొట్లపల్లి గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మొట్లపల్లి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డిజిటల్ బ్యాంకింగ్ సేవలపై బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ నరసింహారావు మాట్లాడుతూ.. ప్రజలందరూ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా, ప్రధానమంత్రి సుకన్య యోజన అటల్ పెన్షన్ యోజన సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా గూగుల్ పే ఫోన్ పే పేటీఎం పలు ఆన్‌లైన్ సేవలులపై వినియోగదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ క్యాషియర్ రంజిత్ కుమార్, బ్యాంక్ సిబ్బంది అనిల్, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు కుమార్ స్వామి, నాబార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యాటకంతో మనోవికాసం..



బహుమతులు ప్రదానం చేస్తున్న వైస్ ప్రిన్సిపాల్ రుక్సానా

భూపాలపల్లి రూరల్: పర్యాటకంతో మనోవికాసం కలుగుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రుక్సానా అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా శుక్రవారం కళాశాలలోని యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రుక్సానా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వివిధ ప్రదేశాల్లో పర్యటించడం వలన మానసిక వికాసాన్ని అంది పుచ్చుకుంటామని, దానివలన జీవితంలో ముందడుగు వేయచ్చని తెలిపారు. అలాగే కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ హైమావతి పాల్గొన్నారు.